శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త





## కౌంటింగ్ నిర్వాహణకు అన్ని ముందస్తు ఏర్పాటు పూర్తి -రిటర్నింగ్ అధికారి



**నెల్లూరు కార్పొరేషన్,మే 22,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ప్రక్రియను ప్రణాళి కబద్ధంగా నిర్వహించేలా అన్ని ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని సిటీ 117-నెల్లూరు సిటీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ తెలిపారు.ఎన్నికల సంఘం,జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కౌంటింగ్ నిర్వహణపై సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ జూన్ నెల 4వ తేదీన ఉదయం 8 గంటలనుంచి ప్రారంభమయ్యే కౌంటింగ్ ప్రక్రియలో మొదటిగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపట్టనున్నామని తెలిపారు.అనంతరం 8:30 గంటల నుంచి ఈవిఎంల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు.ఎన్నికల సిబ్బంది అందరూ అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనాలని ఆదేశించారు.పోస్టల్ బ్యాలెట్,మోమ్ ఓటింగ్ ఓట్లను కార్పొరేషన్ కార్యాలయం స్ట్రాంగ్ రూమ్ నుంచి భద్రతా సిబ్బంది ఆధ్వర్యంలో జూన్ 3వ తేదీ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రియదర్శిని కళాశాల కౌంటింగ్ కేంద్రానికి తరలించనున్నామని తెలిపారు.రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ఏజంట్లను నియమించుకుని,కౌంటింగ్ ప్రక్రియపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు.నియమించుకున్న ఏజంట్లకు సంబంధించిన రిటర్నింగ్ అధికారి వద్ద నుంచి ఐ.డీ కార్డులను తప్పనిసరిగా పొందాలని సూచించారు.కౌంటింగ్ హిళ్లలో చైర్లు,టేబుళ్ల ఏర్పాటు,ఇంటర్నెట్,కేబుల్స్ ,లాప్ టాప్స్ ,ప్రింటర్లు,స్కానర్లు,సిసి కెమరాలు వంటి సాంకేతిక పరికరాలు,విద్యుత్ సౌకర్యం,ఫ్యాన్లు,లైట్లు తదితర మౌలిక సౌకర్యాలను కల్పించాలని సూచించారు.ప్రాంగణంలో తాగునీటి వసతి,పారిశుధ్య నిర్వహణ,బారికేడ్ల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్.ఓ ఆదేశించారు.కనుపర్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పార్కింగ్ వసతి కల్పించామని,పాఠశాల నుంచి ప్రియదర్శిని కళాశాలకు ప్రత్యేక మినీ బస్సుల సౌకర్యం కల్పించామని తెలిపారు.సిబ్బంది అందరికీ అవసరమైన స్నాక్స్ ,భోజన వసతి కల్పించనున్నామని తెలిపారు.కౌంటింగ్ హాళ్లలో నిబంధనల సూచికలు,కౌంటింగ్ వివరాలు ప్రదర్శించేందుకు భారీ స్క్రీన్లను ఏర్పాటు చేయనున్నాని సూచించారు.కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు అనుమతి లేనందున వాటి కోసం ప్రత్యేకంగా డిపాజిట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఎన్నికల సిబ్బంది,రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ సమిష్టిగా కృషి చేసి కౌంటింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేద్దామని ఆర్.ఓ ఆకాంక్షించారు.ఈ సమావేశంలో వివిద రాజకీయ పార్టీల అభ్యర్థులు,ప్రతినిధులు అదనపు కమిషనర్ శర్మద,ఏ.ఆర్.ఓ లు వెంకటేశ్వరరావు,దేవి కుమారి,వెంకటరమణ ఎలెక్షన్ డి.టీ మాదవి,స్వర్ణ,చక్రపాణి,సిబ్బంది పాల్గొన్నారు.

## కంటైనర్ ట్రాలీని ఢీకొన్న ట్రావెల్ బస్సు...ఒకరు మృతి, 12 మందికి తీవ్ర గాయాలు





**కావలి, మే 22 ప్రభాతవార్త** దగదర్తి మండలం సున్నపుబట్టి జాతీయ రహదారిపై బుధవారం వేకువజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కంటైనర్ ట్రాలీని ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా 12 మందికి తీవ్ర గాయాలైనాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలావున్నాయి. విజయవాడ నుండి చెన్నై వైపు వెళ్తున్న శ్రీ వెంకట రమణ ట్రావెల్ బస్సు దగదర్తి-కొడవలూరు మండలాల సరిహద్దు వద్ద సున్నపుబట్టి వెళ్లే సరికి డివైడర్‌ని ఢీకొని అనంతరం నెల్లూరు నుంచి విజయవాడ వెళ్తున్న కంటైనర్ ట్రాలీని ఢీకొని అదే మార్గంలో బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రావెల్ బస్సు డ్రైవర్ మేక శ్రీను(40) అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులో 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనలో తుళ్ళూరుకు చెందిన రమావత్ రాకేష్, ఆయన భార్య మాధవి, కుమార్తె, కుమారుడులు తీవ్ర గాయాలపాలయ్యారు. మాధవ పరిస్థితి విషమంగా వుందని పోలీసులు తెలిపారు. అలాగే మరో కుటుంబానికి చెందిన గొలుసు విజయ, గొలుసు ప్రశాంతి, గొలుసు చైతన్యలు కూడా గాయపడ్డారు. వేకువజామున 3 గంటల ప్రాంతంలో బస్సు ప్రమాదానికి గురికావడంతో నిద్రావస్థలో వున్న వారు ఏమి జరిగిందనే తెలుసుకునే లోగా వారి కాళ్లు, చేతులు తెగిపోయి విరిగిపోయి వుండటంతో పరిసర ప్రాంతమంతా రోదనలతో మారుమోగింది. కావలి రూరల్ సిఐ నాగభూషణం హుటాహుటిన అల్లూరు, దగదర్తి, బిట్రగుంట పోలీస్ సిబ్బంది, హైవే పోలీస్ సిబ్బందితో కలిసి గాయపడిన వారిని హుటాహుటిన నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం ట్రాఫిక్ పునరుద్ధరణ చేపట్టారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సిఐ నాగభూషణం తెలిపారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పగడ్బందీగా నిర్వహించాలి




**నెల్లూరు,మే22 ప్రభాతవార్త-విద్య** రేపటి నుండి జిల్లాలో జరుగనున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఎటువంటి అవకతవకలు జరుగకుండా పగడ్బందీగా నిర్వహించాలని ఇంటర్ బోర్డు ప్రాంతీయపర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం నగరంలోని స్థానిక కెఏసీ జూనియర్ కళాశాలలో చీఫ్ సూపరిరింటెండెంట్లు,కస్టోడియన్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఐఓ మాట్లాడుతు ఈ పరీక్షల నిర్వహణకు జిల్లాలో 51 కేంద్రాలను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ఈ కేంద్రాల్లో తాగునీరు, ఫర్నీచర్, టాయిలెట్స్ వంటి మౌళిక వసతులు కల్పించాలన్నారు.విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అవసరమైన అన్నీ చర్యలు తీసుకోవాలన్నారు. గత మార్చి పరీఓలు తర్వాత ఇంటర్ బోర్డు పరీక్షా విధానంలో మార్పులు చేయపటడం జరిగిందని, దీనికి అనుగుణంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. అ కార్యక్రమంలో డివిఈఓ మధుబాబు, పరీక్షల కమిటి సభ్యులు దీన్‌దయాల్, వేణుగోపాల్, కొండయ్య, లతోపాటూ ఇతర అధికారులు పాల్గొన్నారు .

## కొనసాగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం



**కోవూరు, మే 22 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ రామభక్త బృందం వారిచే హనుమాన్ చాలీసా పారాయణం నిరాటంకంగా కొనసాగుతుంది. ఈ పారాయణం జూన్ 1వ తేది హనుమజ్జయంతి వరకు కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అంతకుముందు ఆలయంలో ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను చేపట్టారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

## హనుమంత సేవలో కోదండరాముడు



**కోవూరు, మే 22 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండ రామ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్స వా ల్లో భాగంగా ప్రాత: కాలమునే స్వామివారికి ఆల య ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వ ర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవ స్థానం ఆధ్వర్యంలో పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. బుధవారం స్వామివారు హనుమంత సేవ అలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారు హనుమంత సేవ అలంకా రంలో కోవూరు పురవీధుల్లో ఊరేగారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దివంగత తోటకూర శేషమ్మ నిర్దిష్ట ధర్మాధాయం నుంచి కోవూరు బలిజ సంఘం ఆధ్వర్యంలో చేపట్టారు.

# నైతిక విలువలతోనే ఉన్నత స్ధానాలు

### సమాజ సేవ విద్యావంతుల భాద్యత
### లక్ష్య సాధనకు అహర్నిశలు శ్రమించండి
### విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్



**వెంకటాచలం మే 22 ప్రభాతవార్త** నైతిక విలువ పాటిస్తూ సమాజ సేవల్లో విద్యా వంతులు భాద్యతగా పని చేయాలని పేదరిక నిర్మానలకు ప్రతి ఒక్కరు తమ వంతు చేయాత నందించాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు.మండల పరిధిలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో 8,9, స్నాతకోత్స వ కార్యక్రములో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్,రక్షణ మంత్రిత్వశాఖ సైంటిఫీక్ అడ్వయిజర్ ఏరోనాటికల్ సొసైటి అఫ్ ఇండియా,ప్రెసిడెంట్ డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి,ఉన్నత విద్యా మండల చైర్మన్ హేమచంద్రారెడ్డి,విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జియం సుందరవల్లి స్నాతకోత్స వ వేడుకల్లో పాల్గొన్నారు.20 మంది విద్యార్థులకు 20 బంగారు పతకాలు,21 మందికి పరిశోధన డాక్టరేట్‌ను,వైద్యలు అపోలో హస్పటిల్ డాక్టర్ ఈసీ వినయ కుమార్‌కు గవర్నర్ చేతులు మీదగా డాక్టరేట్‌ను అందజేశా రు.అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లడుతూ విద్యార్థులు ఒక్క లక్ష్య ఎంచుకోని శ్రమించి పట్టుద లతో విద్యాను అభ్యశిస్తే అనుకున్న లక్ష్యనికి చేరు కోవచ్చుని గవర్నర్ అబ్దుల్ నజీర్ విద్యార్థులకు సూచించారు.మీరు సాదించే డిగ్రీలు మీ వ్యక్తి గత యోగ్యతకు నాదర్శరమని సమాజ సేవ చేయడానికి ఒక సోపానమన్నారు.కరుణ,సమగ్రత,గౌరవాన్ని,నొక్కి చేప్పే సాంప్రాదాయ విలువలను విద్యార్థులందరూ స్వీకరించాలని సూచించారు. మీ విలువలకు కట్టుబడి ఉండటం,మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయలకు గౌరవ ప్రదంగా ఉంటుందన్నారు.గత పది హేనెళ్లగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం సమాజానికి సేవ చేయడంలో విశేషమైన పురోగతిని






సాధించిందన్నారు.ముఖ్యంగా సమాజంలో అట్ట డుగు,వెనుకబడిన వర్గాల అభ్యున్నతిలో విబిన్న రంగాల్లో భాగస్వామ్యానికి అవకాశాలు అందించడం ద్వారా అర్ధికాభివృద్ధి సులభతరం చేయడం ద్వారా విశ్వవిద్యాలయం సామాజిక పురోగతి సాధింది న్నారు.సత్యం జ్ఞాన మనంతం అనే నినాదాన్ని నిజం చేస్తూ విశ్వవిద్యాలయ తమ సేవలు విస్తరించిందని,అత్యుత్తమ న్యాక్ ఎ గ్రేడ్ యానివర్శిటికి రావడం గర్వకారణమని గవర్నర్ అభినందించా రు. ఈకార్యక్రములో కలెక్టర్ హరినారాయణ్ ఉన్నత విద్యా మండల చెర్మన్ హేమచంద్రారెడ్డి,ఎస్పీ జాయింట్ కలెక్టర్ సేదు మాదవ్ వీసి సుందరవల్లి, రిజీస్ట్రార్ రామచంద్రారెడ్డి,తదితరులు పాల్గొన్నారు. డిజిటల్ విప్లవంతో సరికొత్త మార్పులు ,,గవర్నర్ డిజిటల్ విప్లవం విద్యాతో సహ మానవ జీవితంలో ప్రతి అంశాన్ని మార్చివేసిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.డిజిటల్ యుగంలో పోటితత్వం ఉండటానికి ఉన్నత విద్యా సంస్థలు తప్పనిసరిగా డిజిటల్ పరివర్తన సాంకేతికతలను కృత్రిమ మేదస్సు ను స్వీకరించాలన్నారు.విద్యార్థులకు వారి భౌగోళిక స్థానంతో సంబంధం లేకుండా ఉన్నతమైన నాణ్యతతో కూడిన విద్యాను అందించడానికి సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించడంపై ఎక్కువ దృష్టి పెట్టాలసిన అవసరం ఉందిన్నారు.నాణ్యమైన విద్యాను పొందలేని మారుమాల ప్రాంతాలు విద్యార్థులకు విది చాల ముఖ్యమన్నారు.విద్యార్థులందరికి సమాన విద్యా అవకాశాలను అందించడానికి అన్‌లైన్ బోదన ,ఇలెర్రింగ్ సిస్టమ్ వంటి డిజిటల్ ప్లాట్ పారమ్‌ల సాంకేతికను ఉపయోగించడం చాల అవసరం అన్నారు,కమ్యూనిటి డెవలఫ్‌మెంట్ కాలేజి టూ విలేజ్ ల్యాబ్ టు,ల్యాండ్ సోషల్ అవేర్నెస్ కార్యక్రమాలతో సహ సమాజిక ఔట్రిచ్ ప్రోగామ్‌లు విశ్వవిద్యాలయంలో ప్రతిఏడాది నిర్వ హించడం అబీనందనీయ మన్నారు.యూనివర్శిటి ఇండ్రిస్రీ వర్క్ షాపుల ద్వారా విద్యా సమస్థలు పరిశ్రముల మద్య సహకారాని పోంపోదించడంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ చేస్తున్న కృషిని గవర్నర్ ప్రసంశంచారు.

# విక్రమ సింహపురి ప్రపంచంలో నెంబర్ వన్



**వెంకటాచలం మే 22 ప్రభాతవార్త** నేటి విద్యార్థుల్లో అశావాహ ద్వారానే అత్మ విశ్వాసం పెరిగాయని రక్షణ మంత్రితత్వశాఖ సైంటిఫిక్ అడ్వయిజర్ ఏరోనాటికల్ సోసైటి ఆప్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి విద్యార్థులకు సూచిం చారు.మండల పరిదిలోని కాకుటూరు వద్ద ఉన్నవిక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జరిగిన 8,9, స్నాతకోత్స వ వేడుకులో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి పాల్గొన్నారు.అనంతరం సతీష్‌రెడ్డి మాటడుతూ ప్రపంచములోనే విక్రమ సింహపురి విశ్వవిద్యాలయనెంబర్‌వన్ స్దానంలో నిలుస్తుందన్నా రు. యానివర్శిటికి నాక్ సంస్ద ఏ గ్రేడ్‌ను ఇవ్వడం చాల మంచి పరిణామన్నారు.విక్రమ సింహపురి యానివర్శిటి సమాజనికి మంచి పౌరులను అందిస్తుం దన్నారు.ప్రముఖ కవి తిక్కన నెల్లూరు జిల్లాకు సంబదించిన వారేనన్నారు.నెల్లూరు జిల్లాలో డాక్టర్ సర్వేపల్లి రాదాకృష్టన్ చదువుకున్నారు.అలాగే భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయడు ఈ జిల్లా వాసిని గుర్తు చేశారు.ఈజిల్లాలో ఎంతో మంది ఉన్నత చదువు అభ్యశించి ఉన్నతమైన స్దానాలలో ఉన్నారన్నారు.భారతదేశంలో ఉన్న 1168 యానివర్శిటిలలో 123 కోట్ల మంది విద్యార్థులు ఉన్నత స్దాయి చదువులు చదువుకుంటున్నారన్నారు.భారత దేశంలో 80 శాతం మంది ఉన్నత శ్రేణి విద్యార్థులు ఇతర దేశాలకు వెళుతున్నారన్నారు.మన దేశం సాంకేతిక రక్షణ రంగాల్లో ఎంతో ముందుని అన్నారు.యువతలో వచ్చిన అశావాహ దోరణి ఇందుకు కారణమన్నారు .ఈ సందర్భంగా ప్రముఖ చెవి,గొంతు వ్యాది నిపుణులు ఈసీ వినయ కుమార్‌కు గవర్నర్ చేతులు మీదగా గౌరవ డాక్టరేట్‌ను విశ్వవిద్యాలయం అందజేశారు.అదే విదంగా పి,హెచ్,డి చేసిన విద్యార్థులకు డిగ్రీ పేర్తి చేసిన విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదగా పట్టాలను అందజేశారు.ఈ కార్యక్రములో విశ్వవిద్యాలయం వీసి సుందరవల్లి,కలెక్టక్ హరినారాయణ్ ఎస్పీ హరీఫ్ హఫీజ్ జాయింట్ కలెక్టర్ సేదుమాదవ్ డిఆర్‌డిఏ పిడి సాంబశివరెడ్డి నుడా వీసి భాపిరెడ్డి పాల్గొన్నారు.



## రాపూరు శివాలయంలో ఘనంగా లక్ష మల్లెల పూజ



రాపూరు,మే22ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులో బుదవారం వైశఖ పౌర్ణమిని పురస్కరించుకోని రాపూరులోనిశ్రీ రామనాధేశ్వర స్వామి(శివలయం)లో సాయంత్రం శ్రీ లలితాంభికాదేవి అమ్మవారికి లక్ష మల్లెల పూజఅత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు మల్లెపూలను తీసుకువచ్చిసామూహికంగా అమ్మవారికి భక్తి శ్రద్దలతో లక్ష మలెల్ల పూజ నిర్వహించారు. పూజ అనంతరం మహిళాభక్తులకు అమ్మవారి పసుపు ,కుంకుమ,గాజులను ప్రసాదంగా ఆందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలోపాల్గోని అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు కారంచేటి రామనాధేశ్వర శర్మ అమ్మవారికి లక్ష మలెల్ల పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు.

## కోనలో సింహ వాహనంపై నృసింహుని చిద్విలాసం

**పెంచలకోన(రాపూరు),మే22ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనారసింహ స్వామి వారికి నిర్వ హిస్తున్న వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా మూడవ రోజైన బుదవారం స్వామి వారు సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.ఇందులో బాగంగా ఉదయం స్వామి వా ర్లకు పూలాంగి సేవ నిర్వహించారు. అనం తరం మంగళవాయి ద్యాలు, భాజా ,భ జంత్రీలు,గిరిజన వాయిద్యాల నడుమ స్వామి వారికి సింహ వాహనోత్స వం కోనలోని మాధవీధులలో వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని సింహ వాహనంపై వున్న స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించా రు.భక్తులకు కావలసిన దర్శన,బోజన,వ సతి,మంచినీటి సౌకర్యాలను ఆలయ ఉప కమిషనర్ కె. విజయ సాగర్ బాబు,చెంగాళమ్మ దేవస్థానం ఎసి,బ్రహ్మోత్స వాల పర్యవేక్షకుడు డబ్బుగుంట వెంకటేశ్వర్లు, దేవస్థానం ఎఇ వినోద్,ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ,నరసింహ, ఇతర సిబ్బంది పర్యవేక్షించగా స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, నాగరాజ స్వామి తదితరులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సింహవాహనోత్స వం సందర్బంగా భద్రతా ఏర్పాట్లను రాపూరు సిఐ మద్దిశెట్టి సుబ్రమణ్యం,ఎస్ఐ మాల్యాద్రీలు పోలిసు సిబ్బందితో కలసి పర్యవేక్షించారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, ఎస్పి



**నెల్లూరు అర్బన్, మే 22, ప్రభాతవార్త** ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ ఎం. హరినారాయణన్, ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు రోజువారీ తనిఖీల్లో భాగంగా బుధవారం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్, ఎస్పి పరిశీలించారు. అలాగే స్ట్రాంగ్ రూములను సిసి టీవీల ద్వారా మానిటరింగ్ చేస్తున్న కంట్రలోల్ రూమ్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో నెల్లూరు సిటీ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సేదు మాధవన్ పాల్గొన్నారు.

# గ్రామస్తులు విరోచనాలతో బాధపడుతుండటంతో వైద్యుల్ని అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి రూరల్, మే 22 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం సర్వాయపాళెం పంచాయతీలోని మాతినవారిపాళెం గ్రామంలో కొందరు విరోచనాలతో బాధపడుతుండటంతో సర్పంచ్ యానాదయ్య సమస్యను వెంటనే ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన విరోచనాలతో బాధపడుతున్న వారితో ఫోన్‌లో మాట్లాడారు. విరోచనాల వల్ల కిడ్నీలపై కూడా ప్రభావం చూపుతున్నట్లుగా బాధితులు ఎమ్మెల్యేకు తెలియజేశారు. దీంతో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైద్య ఆరోగ్య సిబ్బంది, వైద్యులు, వైద్యశాఖ అధికారుల దృష్టికి సమస్య తీవ్రతను తెలియజేశారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచనల మేరకు గ్రామంలోని తాగునీటి వనరులను పరిశీలించగా తాగునీరు సురక్షితంగా వుందని నిర్ధారణకు రావడం జరిగింది. ఇటీవల రొయ్యల గుంటల్లో పెంచిన రొయ్యలు పాడైపోగా వాటిని గ్రామంలోని కొందరు విక్రయించగా వాటిని తిన్న వారికి మాత్రమే ఆరోగ్య సమస్యలు తలెత్తాయని నిర్ధారణకు వచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి బుధవారం చికిత్స పొందుతున్న కావలిలోని ఉమాచంద్ వైద్యశాలకు వెళ్లి బాధితులను పరామర్శించి వారి యోగక్షేమాలను డాక్టర్‌ని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి అన్ని విధాల వైద్య సదుపాయాలు కల్పించేందుకు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముందుంటారని ఆమె తెలిపారు.

## విజ్ఞాన బాండాగారాలు గ్రంధాలయాలు



**ఉలవపాడు, మే22, ప్రభాతవార్త :** మహానుభావుల కృషి ఫలితంగానే గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలుగా వెలుగొందుతున్నాయని ఉలవపాడు శాఖ గ్రంధాలయాధికారి దాసరి కోటేశ్వరరావు అన్నారు. వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల్లో భాగంగా ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో పాఠశాల విద్యార్థులతో విజ్ఞాన సంబంధమైన పుస్తకాలు చదివించి పిల్లల మానసిక ఆనందం కోసం లెమన్ అండ్ స్పూన్ అనే ఆటను ఆడిపించారు. ఆటలో అలసిపోయిన పిల్లలకు చాకిచర్ల స్టేట్ బ్యాంకు మేనేజర్ కే.మల్లికాదేవి శీతల పానియాలు అందించి వారి ప్రేమకు పాత్రులయ్యారు. బుధవారం జరిగిన శిక్షణా తరగతులకు 45 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులను వేసవి సమ్మర్ క్యాంపులకు పంపిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సహకారం అందిస్తున్న ప్రజానీకానికి గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## పశువైద్య సేవలపై పశుపోషకుల అసంతృప్తి



**ఉలవపాడు, మే 22, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడులోని పశువైద్య సేవలపై పశుపోషకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు నూటికి 80శాత వరకు పశువుల పెంపకం, పాడిపై ఆధారపడి జీవిస్తుంటారు. అటువంటి పశుపోషకుల కొరకు ప్రభుత్వం పశుసవర్ధకశాఖ ఆధ్వర్యంలో వాహనాలను ఏర్పాటు చేసి మీ ఇంటి వద్దకే పశువులకు వైద్యం అందిస్తామని చెప్పడమే తప్ప క్రింది స్థాయిలో మాత్రం అమలు కావడం లేదు. పశు వైద్యశాలలో ప్రభుత్వం అందించే ఉచిత మందులు కూడా సరిగా పశుపోషకులకు అందడం లేదని, వైద్యం కూడా నామమాత్రంగానే ఉందని వాపోతున్నారు. పశువులకు సూడి పరీక్షల నిమిత్తం వైద్యశాలకు తీసుకెళ్తే అంతంతమాత్రంగానే వైద్య సేవలు అందించి మందులు కూడా ప్రైవేటు దుకాణాలకు రాస్తున్నారని ప్రభుత్వం అందించే మందులు సరిగా పంపిణీ చేయడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం అందించే ఉచిత మందులు ఎక్కడికి తరలి వెళ్తున్నాయని ప్రశ్నిస్తున్నారు. పై అధికారులు చొరువ చూపి ప్రభుత్వం అందించే ఉచిత మందులను పశుపోషకులకు అందజేయాలని కోరుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**నెల్లూరు, మే22 ప్రభాత వార్త -విద్య :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌సింగ్ పేర్కొన్నా రు. బుధవారం శ్రీ నరసింహ స్వామి జయంతిని పురస్కరించుకుని నగరంలో మెక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మెక్కలను నాటడం ద్వారా వర్షాలు విస్తారంగా కురుస్తాయని, రైతలకు అన్నీ విధాల మంచిజరుగుతుంద న్నారు. అలాగే మెక్కల పెంపకం వలన వాతవారణ సమతుల్యత సాధ్యమౌతుందన్నారు. ప్రపంచంలో అందరికి ఆహారం, నీరు, దుస్తులు వంటి వాటితో పాటూ గాలి కూడా అవసరమన్నారు. ప్రాణవాయువు అందాలంటే అందరూ మెక్కలు పెంచాలని దీనిని ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు కీపూడి బాబు, అలిమేలు శ్రీను, హర్షవర్దన్, కార్తీక్, పెంచలయ్య, చెంగయ్య, శివ,నాగేంద్ర, మాణిచారి,,రాము, ముని, బాబు, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నమయ్య జయంతి



**నెల్లూరు, మే 22, ప్రభాతవార్త - వైద్యం :** పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య జయంతి ఉత్సవాలను బుధవారం నగరంలో నర్తకి సెంటర్‌లో కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ పామర్లకు సామాన్యులకు తన సంకీర్తనల ద్వారా చైతన్యం కలిగించిన మహోన్నత వ్యక్తి అని వక్తలు కొనియాడారు. 32 వేల సంకీర్తనలు రాసిన అన్నమయ్య నాటికి నేటికి ఏనాటికి ఆదర్శప్రాయుడని అన్నారు. చందస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి అదర్శమయ్యే రీతిలో సంకీర్తనలను భావయుక్తంగా రాసిన ఘనత అన్నమయ్యకే దక్కుతుందని ఆ ట్రస్టు నిర్వహకులు తెలిపారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి పై రాసిన సంకీర్తనలు, ప్రజలలో ఎంతో భక్తి భావాన్ని పెంచాయని వారన్నారు. వెంకటేశ్వర స్వామి ఘనతను తన కీర్తనల ద్వారా ప్రపంచానికి తెలియజేసినా మహోన్నత గాయకుడు అన్నమయ్య అని వారు కొనియాడారు. ఈ సందర్భంగా గానగంధర్వుడు పాటూరి శ్రీనివాసులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీవీ ఆర్టిస్ట్ సింగంశెట్టి మురళీ మోహన్ రావు, జయప్రకాశ్, కేత సుబ్బారావు, దగ్గుపాటి రాధాకృష్ణ, మహేష్, సీనయ్య సత్యం, ప్రసాద్, ఆనంద్, ఎస్కే షఫీ, మారి, మస్తాన్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు తప్పనిసరి



**కోవూరు, మే 22 ప్రభాతవార్త :** ప్రతి రైతు మట్టి పరీక్షలు చేయించుకుని పోషక లోపాన్ని సవరించుకుని సేంద్రియ ఎరువులను సమతుల్యంగా వాడి సూక్ష్మ పోషక లోపాన్ని నివారించుకోవాలని నెల్లూరు జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతీదేవి అన్నారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామంలో పీఎం ప్రణామ్ కార్యక్రమంలో భాగంగా భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడుతూ సేంద్రియ ఎరువుల వాడకం తగ్గించడం వలన నేల చౌడుభారి పోతుందన్నారు. పంట ఉత్పత్తుల్లో పోషకాల లోపం ఉండడం వలన వ్యాధి నిరోధక శక్తి తగ్గి అనేక రోగాల పాలవుతుందన్నారు. జీవన ఎరువులు అయిన అజోస్పిరిల్లమ్, అజిటోబాక్టర్ , భాస్వరం మొదలైనవి వాడకం పెంచాలన్నారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి శైలజాకుమారి మాట్లాడుతూ వేసవి దుక్కిల వలన భూమిలోని సిలీంద్రాలు పురుగులకు సంబంధించిన గుడ్లు కోశస్త దశలను నశింపబడతాయన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, జనుము, పిల్లిపెసర 50 శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుందని, రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇఫ్కో మేనేజర్ వీఆర్ లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, కేవీకే ప్రోగ్రామ్ అసిస్టెంట్ పి. అనూష, వీఏఏలు నారాయణ, మౌనికలు ఉన్నారు.

## జన విజ్ఞాన వేదిక వేసవి శిభిరం




**నెల్లూరు, మే 22, ప్రభాతవార్త - వైద్యం :** వేసవిలో పిల్లలకు ఆటపాటలతో ఆహ్లాదంగా గడిపేందుకు, వినోదంతో పాటు విజ్ఞానం, సృజనాత్మకత కోసం జనవిజ్ఞాన వేదిక వేసవి శిభిరం నిర్వహించారు. నగరంలోని రామ్ నగర్ నందు మైపాడు గేట్ బుధవారం సాయంత్రం 4 గంటలకు ఉచిత వేసవి వినోద శిభిరం వారం పాటు జరుగుతుందని జనవిజ్ఞాన వేదిక నాయకులు తెలిపారు. అనంతరం వారి తొలి ప్రారంభ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు. విజయమ్మ ఇంటి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ. విజయ్ కుమార్, డాక్టర్ కె. శ్రీను నాయక్, ప్రజాకళాకారులు పార్వతీశం, సుబ్రమణ్యం, ఇంజనీరింగ్ విద్యార్థులు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఆటపాటలతో అలరించాయి. కూల్ డ్రింక్స్‌తో ప్రమాదం అని డాక్టర్ నాయక్ డెమో ద్వారా వివరించారు.

## పంటసాగులో రైతులకు అవగాహన



**బుచ్చి మే 22 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి ఎం .సురేంద్రరెడ్డి భూసార పరిరక్షణకు రైతులకు అవగాహన సదస్సు, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటసాగులో రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలని తెలియజేశారు. ఇందుకోసం పట్టరోట్ట ఎరువులను సాగు చేయాలని అన్నారు. రైతు భరోసా కేంద్రాలలో రాయితీపై పట్టరోట్ట విత్తనాలను అందిస్తున్నారని తెలిపారు. జీలుగ కేజి రూ 44, జనుము 44 రూపాయాలు, పిల్లిపెసర 67 రూపాయాలు, అందిస్తున్నట్లు తెలిపారు. రైతులందరు వీటిని తీసుకోవాలని సూచించారు. ఎడగారులో పంట పొలాలన్ని ఖాళీగా ఉన్నందున వీటి సాగు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డి. అనిత,బి .పవన్‌కుమార్ రైతులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో ఉచిత వైద్య శిభిరం

**నెల్లూరు రూరల్, మే 22, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నరసింహకొండ వద్ద ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నెల్లూరు జిల్లా శాఖ బుధవారం ఉచిత వైద్య శిభిరంను ఏర్పాటు చేశారు. రెడ్ క్రాస్ వైద్య శిభిరంను వచ్చిన అనేక మంది భక్తులకు ప్రధమ చికిత్స వారికి ఉన్నటువంటి వ్యాధులకు రెడ్ క్రాస్ ఏఆర్‌వి క్లినిక్ వైద్యుడు వి. రమణయ్య సలహాలను, మందులను ఉచితంగా అందజేసారు. శ్రీ దాసరి రాజేంద్రప్రసాద్, రెడ్ క్రాస్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు వైద్య శిభిరంనకు వచ్చినటువంటి భక్తులకు కూరగాయల మార్కెట్ వద్ద ఉన్నటువంటి రెడ్ క్రాస్ జనరిక్ మెడికల్ షాపు నందు అతి తక్కువ ధరకు మందులను అందించడం జరుగుతుందని, అంబులెన్స్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, అవసరమైన వారు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వాలంటీర్స్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొని భక్తులకు సేవలను అందించారు.

## రొయ్యల గుంటల మోటర్లు ధ్వంసం



**విడవలూరు,మే 22,ప్రభాతవార్త :** మండలం కేంద్రం ముసలాంరెడ్డి గుంట గ్రామంలో టిడిపి నేత సత్యవోలు సత్యం రెడ్డి సాగు చేసుకుంటున్నాడు అయితే బుధవారం తెల్లవారుజామున మోటర్లను ధ్వంసం చేసినట్లు ఆయన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయపరంగా ఎదుర్కోలేక జరిగే ఎన్నికలలో ఓటమిపాలవుతారని వ్యక్తిగతంగా తాము రొయ్యల సాగు పంటలపై కక్ష సాధింపులు చేశారని ఆయన తెలియజేశారు. ధైర్యం ఉంటే రాజకీయపరంగా ఢీకొనాలి తప్ప ఇలా వరి పంటలపై దిగజారిన రాజకీయాలు చేయడం సిగ్గుచేటని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో దుండగులపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. తాము గుంటల మీద అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తులను బయటికి వెలిగి తీస్తామని ఆయన తెలియజేశారు.

## సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన



**విడవలూరు,మే 22,ప్రభాతవార్త :** మండలం వావిళ్ళ గాజులదిన్నె గ్రామాల్లో రైతులకు సేంద్రియ ఎరువులపై బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం ఆర్.బి,కెలో కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకట కిష్టయ్య మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి రావడం జరుగుతుంది. ప్రతి రైతు డి ఏ పితప్పనిసరిగా వరి పంట పైవాడాలన్నానరు. నానో వీడియో కూడా వాడడం వల్ల వరినానింగా రావడం జరుగుతుంది. పచ్చి రొట్ట విత్తనాలను కూడారైతులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏలు చరణ్ బాబు, పూజిత పాల్గొన్నారు.

## 1962లో తొలిసారిగా కాంగ్రెస్ బోణి

**కోవూరు, మే 22 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంకు సంబంధించి 1962లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ తొలిసారిగా విజయం సాధించి శాసనసభలో అడుగు పెట్టింది. కోవూరు నియోజకవర్గం నుంచి ఇందిరా కాంగ్రెస్ అభ్య ర్థిగా రేబాల దశరథరామిరెడ్డి పోటీ చేయగా ఆయనకు ప్రత్యర్థిగా భారతీయ కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా బసవారెడ్డి శంకరయ్య పోటీ చేశారు. ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రేబాల దశరథరామిరెడ్డికి 29914 ఓట్లు రాగా, భారతీయ కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా బసవారెడ్డి శంకరయ్య కు 29391 ఓట్లు పోల్ అయ్యాయి. మొత్తం నియోజకవర్గంలో 1962లో 77,536 ఓట్లు నమోదు కాగా.. 61183 మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. అప్పట్లో ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థికి వచ్చిన మెజార్టీ కేవలం 523 ఓట్లు కావడం గమనార్హం.

**ప్రకటన**

ఇందువెంట యావన్మందికి తెలియజేయటం ఏమనగా మా క్లయింటు అయిన మాకిన లక్ష్మి దేవమ్మ భర్త లేట్ సుబ్బరామయ్య మద్దూరుపాడు కావలి మున్సిపల్ ఏరియా అను వారికి వారసత్వంగా ఈ క్రింది నోటీసు షెడ్యూలు ఆస్తి సంక్రమించి గత 40 సంవత్సరములుగా అనుభవించుకొనుచున్నారు. సదరు ఆస్తి మా క్లయింటు స్వాధీన అనుభవంలో ఉన్నందున మా క్లయింటు తన పేర రెవెన్యూ రికార్డులో పొందుపరచుటకు కావలి తహశీల్దారు వారికి అర్జి ఇచ్చిఉన్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని తన పేరున పట్టాదారు పాస్‌బుక్ 1బి మరియు అడంగల్స్ పొందుటలో ఎవరికైనా అభ్యంతరం ఉన్నఎడల ఈ రోజు నుంచి 10 రోజులలో తెలుపుకోగలరు.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కావలి సబ్ రిజిస్ట్రేషన్ ఏరియా మద్దూరుపాడు సర్వే నెం: 208 లో Ac 1-40 సెంట్లు మెట్ట భూమికి హద్దులు.

తూర్పు - కాలువ, దక్షిణం - పోతవబోయిన వేణుగోపాల్, పడమర - చీకుర్తి సింగయ్య, సుభాషిణి భూమి, ఉత్తరం - పులుసు వెంకాయమ్మ వగైరాల భూమి

పువ్వాడ ప్రసాద్, అడ్వకేట్
కోర్టు వెనక వీధి, కావలి. సెల్: 9440334204

## చప్పిడి కుటుంబాన్ని పరామర్శించిన చేజర్ల



**నెల్లూరు, మే 22, ప్రభాతవార్త - వైద్యం :** కోవూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జి చప్పిడి శ్రీనివాసులు రెడ్డి తండ్రి చప్పిడి సుధా కర్ రెడ్డి (పేపర్ సుధాకర్ రెడ్డి) ఇటీవల పరమపదించిన విషయం విధితమే. ఈ సందర్భంగా నగరం లో మాగుంట లేఔట్‌లో ఉన్న వారి నివాసంలో చప్పిడి శ్రీనివా సులు రెడ్డిని, వారి కుటుంబ సభు ్యలను తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్‌ప్రధానకార్యదర్శిచేజర్లవెంకటేశ్వరరెడ్డి బుధవారంపరామర్శించారు. ఆయనతో పాటు పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఐటిడిపి అధ్యక్షుడు ఎస్‌కె రసూల్, కోవూరు 8వ వార్డు సభ్యులు ఇంటురు విజయ్ ఉన్నారు.

## మాగుంట శ్రీనివాసులు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సీవీ శేషారెడ్డి



**నెల్లూరు, మే 22, ప్రభాతవార్త - వైద్యం :** ఈ నెల 13వ తేదిన జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఒంగోలు పార్లవమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి, ఈ రోజు నెల్లూరుకు విచ్చేసిన మాగుంట శ్రీనివాసులు రెడ్డిని బుధవారం నగరంలోని ఆయన నివాసంలో, మాజీ ఎమ్మెల్యే సివి శేషారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనని సివి శేషారెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర అగ్రికల్చర్ మాజీ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కనకట్ల రఘురాం ముదిరాజ్ ప్రమీద శ్రీనివాసులు, కంటు సాయిరాం, పుష్పరాజ్‌లు ఉన్నారు.

## శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు



**ఉలవపాడు, మే 22, ప్రభాతవార్త :** శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఉలవపాడు ఎస్సై బాజిరెడ్డి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూన్4న ఎన్నికల ఫలితాల నేపధ్యంలో సోషల్ మీడియాలో ఏ పార్టీనైనా రెచ్చకొట్టే విధంగా పోస్టులు పెడితే సహించేది లేదని అదే విధంగా ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 30వ వార్డులో సమస్యల్ని పరిష్కరించండి

### మున్సిపల్ కమిషనర్‌ని కలిసిన ఆ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ గాదంశెట్టి



**కావలి, మే 22 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని 30వ వార్డులో సమస్యల్ని పరిష్కరించాలని ఆ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ గాదంశెట్టి వేణుగోపాల్ కోరారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌ని కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాదంశెట్టి మాట్లాడారు. 30వ వార్డులోని సబ్‌కోర్టు సమీపంలో వున్న కోటావారి వీధిలో నరేంద్ర భారతి స్కూలు పక్కన రెండు ఖాళీ స్థలాలు వున్నాయన్నారు. ఆ స్థలాలు నిరుపయోగంగా వున్నాయని తెలిపారు. ఆ స్థల యజమానులు ఎవరో కూడా తెలియదన్నారు. ఆ స్థలాలలో విపరీతంగా పెరిగి వున్న చెట్ల వల్ల విష సర్పాలు తిరుగుతున్నాయన్నారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారు పాములతో భయంతో జీవిస్తున్నామని చెబుతున్నారన్నారు. ఇటీవల తాము ఎన్నికల సమయంలో ప్రచారానికి వెళ్లినప్పుడు అక్కడి ప్రజలు ఈ సమస్యను తెలియజేశారన్నారు. ఈ విషయాన్ని ఎన్డీఎ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్‌ని కలిసి సమస్యను తెలియజేసి పరిష్కరించమని చెప్పడం జరిగిందన్నారు. ఈ రోజు ఆయన ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్‌ని కలిసి వినతి పత్రం అందజేశామన్నారు. ఆ స్థలాల్ని పరిశీలించి తగు చర్యలు తీసుకొని అక్కడ నివసిస్తున్న ప్రజలకు ఇబ్బందులు, ప్రాణభయం నుంచి కాపాడాలని కమిషనర్‌ని కోరారు. కమిషనర్ స్పందించి ఆయా శాఖల వారిని పిలిపించి ఈ స్థలం ఎవరిదో తెలుసుకొని వారికి తెలియజేసి శుభ్రం చేయించాలని చెప్పాలన్నారు. లేనిపక్షంలో మున్సిపల్ వర్కర్ల చేత శుభ్రం చేయించి బోర్డు ఏర్పాటు చేయాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 30 వార్డు టిడిపి నాయకులు పెసల పవన్, రాజాసుబ్బారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నానో డీఏపీ యూరియా రైతులు అలవాటు చేసుకోవాలి



**కోవూరు, మే 22 ప్రభాతవార్త :** ప్రస్తుతం వ్యవసాయం సాగు చేస్తున్న రైతులు సాగు ఖర్చులు తగ్గించి పంటల దిగుబడిని ఘననీయంగా పెంచుకునేందుకు నానో డీఏపీ, నానో యూరియా వాడుకోవడం వలన వాతావరణ కలుష్యం తగ్గడమే కాకుండా ఖర్చు కూడా ఘననీయంగా తగ్గుతుందని ఇఫ్కో మేనేజర్ వీఆర్ లక్ష్మీనారాయణ తెలిపారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలో రైతులకు యూరియాతో నానో డీఏపీ కలిపి ఏ విధంగా చేపట్టాలో డెమో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిని వాడడం వలన రైతులకు ఎంతో ప్రయోజనకరం ఉంటుందన్నారు. సాగు ఖర్చు తగ్గి దిగుబడి పెంచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు వీటిపై అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతీదేవి, వ్యవసాయాధికారులు శైలజాకుమారి, ఇందిరావతి, రైతులు ఉన్నారు.

## నేడు కొండబిట్రగుంటలో వైశాఖ పౌర్ణమి గరుడ సేవ

**బిట్రగుంట, మే 22 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం వైశాఖ మాస పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామికి గరుడ సేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## ఆధార్ సేవలకు క్యూలో పడిగాపులు



**నెల్లూరు అర్బన్, మే 22, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయ కాంపౌండ్‌లో వున్న ఆధార్ సెంటర్ వ్యవహార శైలి సరిగా లేకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఉన్న కాంటాయినగర్‌లో ఆధార్ కేంద్రం గత కొద్ది నెలలుగా నడిపిస్తున్నారు. ఇక్కడ ఆధార్ కావాలి అంటే మార్పులు చేర్పులు చేయాలి అంటే అధిక డబ్బు పెడితే ఎలాంటి పనులు అయినా సజావుగా సాగిపోతాయి. ఎలాంటి ప్రూఫ్‌లు లేకపోయినా సజావుగా పని సాగిపోతుంది. ఇక్కడ ప్రజలు పొద్దున నుంచి పడి గాపులు చేయాల్సిందే. ప్రభుత్వ కార్యాలయంలో ఇక్కడ జరుగుతున్న పైసా వసూల్‌ని అధికారులు దృష్టి పెట్టి ప్రజలకి న్యాయం చేయ్యాలని కోరారు. కొత్త ఆధార్ ఉచితంగా తీయాలి. మార్పులు, చేర్పులకు 50 రూపాయలు తీసుకోవాలని కానీ ఇక్కడ అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. ప్రజలు ఈ కేంద్రంలో ఆధార్ తీసుకోవాలి అంటే క్యూలో పడిగాపులు కాయాల్సిందే.

## ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలంటూ డిఈఓకు వినతి



నెల్లూరు,మే22 ప్రభాతవార్త-విద్య జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల సమస య్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం అపుస్మా జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావుకు ఆయన కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అపుస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతన శ్రీధర్ మాట్లాడుతు ట్రాన్స్ ఫర్ సర్టిఫికేట్ , రికాడ్ షీట్‌పై క్లారిటీ ఇవ్వాలని కోరారు. అలాగే టిసీ లేకుండా విద్యార్థులు ఇతర పాఠశాలల్లో చేరకుండా ఉత్తర్వులు జారీ చేయ్యాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాల్లో తమ పాఠశాలలకు తెలియకుండా కంప్యూటర్ సెక్షన్స్ నిర్వాహకులు చైల్డ్ ఇన్‌ఫో బకాయిలు ఉన్న విద్యార్థుల పేర్లు తొలగిస్తున్నారని, ఇది సరైన పద్దతి కాదన్నారు. జిల్లాతోపాటూ నగరంలో కూడా కార్పోరేట్ పాఠశాలలు అనుతములు లేకుండా అదనపు శాఖలను విస్తరిస్తున్నాయని, దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. అనుమతి లేని కార్పోరేట్ పాఠశాలలపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూతన సిలబస్ ప్రకారం 10వ తరగతి మెడల్స్ పేపర్స్‌ను అందజేయ్యాలన్నారు. జిల్లా కామన్ పరీక్షా బోర్డు అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేయ్యాలన్నారు. ఈ మేరకు తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ సభ్యులు రవీంద్రరెడ్డి, నగర అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, కోశాధికారి అభిషేక్ రెడ్డి, సభ్యులు, బాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెంకట్రాది తదితరులు పాల్గొన్నారు.

## ముళ్ళ పొదలో మద్యలో కనిగిరి రిజర్వాయర్

### రేడియల్ గేట్స్ ..ఇరిగేషన్ ఎస్ఇ సార్ ! పట్టించుకోండి



బుచ్చి మే 22 ప్రభాతవార్త కనిగిరి రిజర్వాయర్‌కి సంబంధించిన మెయింటెన్స్ పనులు జరిగి చాలా కాలం అయింది దానిని పట్టించుకున్న దాఖలాలేవు. రిజర్వాయర్‌కి వరద నీరు ఎక్కువ అయినప్పుడు ఎత్తే రేడియల్ గేట్స్ ( మంబాయి కలుజులు) చాలా ప్రాధాన్యతను సంతరించుకున్నవి. వీటిని కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇవి కూడా మరమ్మత్తులకు గురైనట్లు తెలుస్తొంది. గత కొన్ని సంవత్సరాల నుండి ఇరిగేషన్ అధికారులు మరమ్మత్తులు చేసిన దాఖలాలు కనబడడం లేదు. మెయింటెన్స్ లేనందున వర్షాకాలంలో వరదలు వస్తే ఈ గేట్లు ఆపరేట్ చేయాలంటే ఎత్తాలన్నా చాలా ఇబ్బంది కరమే. అలాగే పలు కాలువలకు సంబందించిన రెగ్యులేటర్లు కొన్ని మెయిన్‌టెన్స్ లేక తుప్పు పట్టి వున్నాయి. ఇక కనిగిరి రిజర్వాయర్ కట్టపైన పెద్దపెద్ద చెట్లు మొలిచి వేర్లన్ని కట్టలోపలికి చొచ్చుకొని పోయి ఉన్నాయి. కట్టకు కూడా ప్రమాదం పొంచి వుంది అని చెప్పవచ్చు. అలాగే పలు డ్రైన్లు, కాలువలు పూడిపోయి ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా వాటిని పూడిక తీసిన పాపాన పోలేదు. ప్రస్తుతం రెండో కారు కూడా లేదు. కనిగిరి రిజర్వాయర్‌కి సంబందించిన ప్రధానమైన గేట్లు, పలు కాలువలకు సంబందించిన రెగ్యులేటర్లు బాగు చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. సదరన్ చానల్‌పైన మినగల్లు వద్ద బ్రిడ్జి పడిపోయి వుంది. దానిని ప్రస్తుతం నిర్మాణం చేసుకోవచ్చు. అలాగే అన్నారెడ్డిపాళెం వద్ద సదరన్ చానల్‌పైన వున్న బ్రిడ్జి పడిపోయే స్దితిలో వుంది దాని స్దానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేసుకోవచ్చు. ఇరిగేషన్ మరమ్మత్తులకు ఇది చాలా అనుకూలమైన సమయం ఇరిగేషన్ ఎస్ఇ కనిగిరి రిజర్వాయర్, కాలువల రెగ్యులేటర్ల మరమ్మత్తులు, కొత్త బ్రిడ్జిల నిర్మాణాలు చేపటాలని రైతులు కోరుతున్నారు.

## నరసింహుని సేవలో జనసేన నేత గునుకుల



**నెల్లూరు,మే22 ప్రభాతవార్త-విద్య** నెల్లూరురూరల్ నరసింహ కొండపై వెలసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆ పార్టీ మద్దతు దారులు మావిళ్ల భార్గవ్, ఇతర జనసైనికులతో కలిసి స్వామి వారిని దర్శిం చుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు వేద మంత్రాలతో సాదర స్వా గతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతు ఎవరెన్ని కుయుక్తులు పనిన్నా జూన్ 4న ప్రజా తీర్పు తమకు అనుకూలంగా వస్తుందని, ప్రజా ప్రభుత్వం తప్పక ఏర్పడుతుందన్నారు. ఓడిపోతా మన్న బయంతో ఈ ఎన్నికల్లో వైకాపా నేతలు మా రణ హోమాన్ని సృష్టించారని, ఎమ్మెల్యే అభ్యర్థిపై హత్యాయత్నం, అలాగే మాచర్ల పినెల్లి ఈవిఎం బాక్కులను బద్దలు కొట్టడం వంటివి ప్రజా స్వామ్యంలో మాయని మచ్చలన్నారు. వీరిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం దేవర పాళెంలో రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కృసిచేయ్యాలని గ్రామస్తుల మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రశాంత్‌గౌడ్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సత్యనారాయణ స్వామి వారి మోహినీ ఉత్సవం



**కావలి, మే 22 ప్రభాతవార్త** కావలి రామమూర్తిపేటలో వేంచేసి వున్న శ్రీ సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడో రోజైన బుధవారం ఉదయం 8 గంటలకు హోమ పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హోమ పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హోమ పూజల్లో పాల్గొన్నారు. ఉదయం 9.30 గంటలకు మోహినీ ఉత్సవం వైభవంగా జరిగింది. స్వామి వారిని భక్తులు దర్శించుకొని తరించారు. రాత్రి 8 గంటలకు గరుడ సేవ ఉత్సవం ఘనంగా జరిగింది. శ్రీ స్వామి వారు గరుడ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం నుండి ట్రంకురోడ్డులో స్వామి వారు గరుడవాహనంపై ఊరేగారు. దారి పొడవునా భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించారు. ఆలయ అర్చకులు డి.శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు. గురువారం 7 గంటలకు పెండ్లికుమారిని సేవ-అబిషేకం, 8 గంటలకు హోమం, 10.30 గంటలకు శాంతి కళ్యాణం జరుగుతుందని ఆలయ అర్చకులు డి.శ్రీనివాసాచార్యులు తెలిపారు. రాత్రి 7 గంటలకు హోమం, పూర్ణాహుతి, 8 గంటలకు గజవాహన సేవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.






## అవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండండి



**సంగం మే 22 ప్రభాతవార్త** సంగం తహసిల్దారు కార్యాలయంలో అన్ని గ్రామాలకు సంబందించిన విఆర్ ఒలతో తహసిల్దారు రమాదేవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గ్రామాలలో పోలింగ్ అనంతరం ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవా లని ఆమె సూచించారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు పరిస్దితులు గమనిస్తు ఉండాలని అవసరమైతే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఆమె సూచించారు.

## అల్లూరులో ముందస్తు ఆయుధాలు తనిఖీ



అల్లూరు, మే 22 ప్రభాతవార్త అల్లూరు మండలంలో ఎన్నికలలో భాగంగా జూన్ 4వ తేది జరిగే కౌంటింగ్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బుధవారం అల్లూరులోని చెట్లమిట్ట ఏరియాలో కావలి రూరల్ సిఐ నాగభూషణం ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సిఐ నాగభూషణం మాట్లాడుతూ జూన్ 4వ తేది జరిగే కౌంటింగ్ సందర్భంగా అనుమానితుల ఇళ్ళలో తనిఖీలు నిర్వహించి ఆయుధాలు వుంటే స్వాధీనం చేసుకుంటున్నామన్నారు. పాత నేరస్తులు అల్లర్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోవిందా..గోవిందా అంటూ భక్తుల నామస్మరణలతో ప్రతిధ్వనించిన కోన గిరులు



పెంచలకోన(రాపూరు),మే22 ప్రభాతవార్త గోవిందా,గోవిందా అంటూ భక్తులు పెద్ద ఎత్తున చేసిన గోవింద నామస్మరణలతో పెంచలకోనలోని కొండ కోనలు మార్మోగి పోయాయి. బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు బుధవారం నృసింహ జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున వచ్చినభక్తులతో పెంచలకోన నిండిపోయింది. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు, సాయంత్రం ఊంజల్ సేవ, తిరుచ్చి ఉత్సవం నిర్వహిం చారు. రాత్రి 12 గంటలకు స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడ వాహనాన్నిపలు రకాలైన పుష్పాలతో శోభాయమానంగా ఆలంకరించి దానిపై ఇంకా సుందరంగా ఆలంకరించిన శ్రీ పెనుశిల లక్ష్మీ నారసింహ స్వామి వారిని వుంచి భాజా భజంత్రీలు, మంగళవాయిద్యాలు, గిరిజన వాయిద్యాల మద్యస్వామి వారి స్వర్ణ గరుడవాహనోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారి స్వర్ణ గరుడోత్సవం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున గోవిందా, గోవిందా అంటూ నామస్మరణలు చేస్తూవుండిపోయారు. భక్తులుచేసిన గోవింద నామస్మరణలకు కోనలోని కొండలు ప్రతిధ్వనించాయి. ఈ గరుడోత్సవానికి నెల్లూరు జిల్లా నుండే కాక, తిరుప తి,అన్నమయ్య, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల నుండి, తెలంగా ణా, కర్నాటక, తమిళనాడు నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై గోవింద నామ స్మరణలు చేస్తూ స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్త లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్వామి వారి స్వర్ణ గరుడవాహనోత్సవం సందర్భంగా ఎటువంటి ఆవాం చనీయ సంఘటనలు తలెత్తకుండా ఆత్మకూరు డిఎస్పీ కోటా రెడ్డి ఆదేశాలతో రాపూరు సిఐ మద్దిశెట్టి సుబ్రమణ్యం, ఎస్ఐ మాల్యాద్రీలు, ఇతర పోలీసుసిబ్బందితో కలసి భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ కె. విజయ సాగర్ బాబు, చెంగాళమ్మ దేవస్థానం ఎసి, బ్రహ్మోత్సవాల పర్యవేక్షకుడు డబ్బుగుంట వెంకటేశ్వర్లు, దేవస్థానం ఎఐ వినోద్ ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, నరసింహ, ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి ,వినోద్ స్వామి, నాగరాజ స్వామి తదితరులున్నారు

## గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ఘన స్వాగతం







**వెంకటాచలం మే 22 ప్రభాతవార** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ 8,9, స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గోనేందుకు నెల్లూరుకు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఘన స్వాగతం పలికారు. గుంటూరు నుంచి రైలులో బయలుదేరిన గవర్నర్ మంగళవారం రాత్రి నెల్లూరుకు చేరుకున్నారు. నెల్లూరు రైల్వే స్టేషన్‌లో జిల్లా కలెక్టర్ హరినారాయణన్, ఎస్పీ హరీష్ హఫీజ్, విక్రమ సింహపురి ఉపకులపతి ఆచార్య జి ,సుందరవల్లి, జాయింట్ సేదు మాధవన్, మున్సిపాల్ కమిషనర్ వికాస్ మర్మత్, రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, పుష్ప గుంచ్చాలతో ఘనంగా స్వాగతం పలికారు. యూనివర్శిటిలో గవర్నర్‌కు పోలీసల గౌరవ వందనం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గోనేందుకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు యానివర్శిటి వద్ద పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. గవర్నర్ వివిఎస్‌యూ వైస్ చాన్సలర్ సుందరవల్లి పుష్ప గుచ్చాంతో స్వాగతం పలికారు.

## గవర్నర్‌కు వీడ్కోలు పలికిన జిల్లా యంత్రాంగం



నెల్లూరు అర్బన్, మే 22, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా కాకుటూరులో ఉన్న విక్రమ సింహపురి యూనివర్శిటీ స్నాతకో త్సవంలో పాల్గొని విజయవాడ వెళ్తున్న రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్, జిల్లా ఎస్పి ఆరిఫ్ హఫీస్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ జీఎం సుందరవల్లి, రిజిస్ట్రార్ రామచంద్రా రెడ్డి వీడ్కోలు పలికారు. మంగళవారం రాత్రి నెల్లూరు విచ్చేసిన గవర్నర్ బుధవారం విక్రమ సింహపురి యూనివర్శిటీలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొని నెల్లూరు నుండి సాయంత్రం 6 గంటలకు సంఘమిత్ర ట్రైన్‌లో బయలుదేరి విజయవాడ వెళ్లారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్, రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, నుడా వైస్ చైర్మన్ టి. బాపిరెడ్డి, ఎక్సైజ్ శాఖ ఇఎస్‌కె నాగమల్లేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెంచలస్వామి తిరునాళ్ళకు ఊరంతా సందడి

**కలువాయి మే 22 ప్రభాతవార్త** పెంచలకోన పెంచలయ్యస్వామి తిరునాళ్ళకు ఊరంతా సందడిగా తిరునాళ్ళకు వెళ్ళే భక్తులకు తన వంతు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు గ్రామం మొత్తం భక్తి శ్రద్దలతో నిమగ్నమైయ్యారు. రాపూరు మండలం పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని బుధవారం జయంతి సందర్భంగా పెంచలకోనకు వెల్లే భక్తులకు మండలంలోని దాచూరు గ్రామంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం నుండి మంచి నీరు మజ్జిగ, నిమ్మరసంతో పాటు బోజనవసతిని భక్తులకు ఏర్పాటు చేశారు. తిరునాళ్ళకు వెల్లే భక్తులకు గ్రామస్తులు, యువకులు అందిస్తున్న సేవా కార్యక్రమాలు అందర్ని ఆకట్టుకున్నాయి. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు దా చూరు గ్రామస్తులు మర్యాదలు మంత్ర ముగ్గలను చేశాయి. సేవ కార్యక్రమాలు మొదటి రోజు పీర్ల సోదరులు ,రెండోవరోజు గ్రామస్తులు, దాతలు, మూడవరోజు పమ్మిదల సోదరులు ,నాలుగోవరోజు అమరా శివ, కిషోర్ వారి కుటుంబసభ్యులు సేవా కార్యక్రమాలకు సహకారం అందించగా దాచూరు పాత ఊరు నుండి 2008 నుండి బ్రహ్మోత్సవాలకు మంచి నీటితో సేవ కార్యక్రమాలు ప్రారంబించి ప్రస్తుతం పెద్ద ఎత్తున అన్న ప్రసాదాలతో భక్తులకు స్వామి వారిపేరట సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

**కలువాయిలో...** పెంచలకోన బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని బుధవారం జయంతి సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో వరల విశ్వనాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో మంచినీరు మజ్జిగ ఏర్పాటు చేశారు. అదే విధంగా కుల్లూరు గ్రామంలో హైవేపై వాహనాలలో వెళుతున్న భక్తులకు గ్రామ యువత ఆద్వర్యంలో అన్న ప్రసాద, మంచినీటిని ప్యాకిట్లు అందజేశారు.

## నృసింహ జయంతి సందర్భంగా కోనలో పోటెత్తిన భక్తులు





**పెంచలకోన(రాపూరు), మే22ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో నృసింహ జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున వచ్చిన భక్తులతో కోన నిండిపోయింది. ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు కోనకు చేరుకోని తలనీలాలు సమర్పించి, స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద ఉదయం స్వామి వారికి సింహ వాహన సేవ, ఉదయం 11.30 కి పాలు, పెరుగు, నెయ్యి, తేనే, వంచదారలతో పంచామృతాభిషేకాలు, పలు రకాల పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలు, పసుపు, కుంకుమ, చందనం, కొబ్బరి నీరులతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం(అభిషేకం), నిర్వహించారు. సాయంత్ర o6 గంటలకు స్వామి, అమ్మవార్లకు తిరుచ్చి ఉత్సవం, సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు కోనకు రావడంతో కోనలో దారులన్ని భక్తులతో నిండిపోయాయి. కోనలోని అన్ని కులాల సత్రాలలో అన్నదానం నిర్వహించారు. వీరితో పాటు పలువురు భక్తులు సైతం పెంచలకోనలో, తెగచర్ల క్రాస్ రోడ్డులో, మంగలోల్ల బావి వద్ద పెద్ద ఎత్తున అన్న దాన కార్యక్రమం, మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులఅకలి తీర్చారు. స్వామి వారి ఆలయం చుట్టూ పలువురు మహిళా భక్తులు వరపడ్డారు. అమ్మవారి ఆలయం వద్దపిల్లలు లేని వారు వారి పవిట చెంగును చింపి అందులో రాళ్ల పెట్టి పిల్లలను ప్రసాదించాలని అమ్మవారికి మొక్కుకోనిచెట్లుకు ఊయలలు కట్టారు. ఎండ వేడిమికి పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారి పుష్కరిణిలో స్నానలు ఆచరించిఅక్కడ వున్న చెట్ల కింద సేద తీరారు. భక్తులకు స్వామి వారి దర్శనం త్వరితగతిన జరిగేలా ఆలయ ఉప కమిషనర్ కె. విజయసాగర్ బాబుతో పాటు, బ్రహ్మోత్సవాల ప్రత్యేకాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, ఆలయ సినియర్‌సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణలతో ఆలయంలో క్యూలైన్ల వద్ద పర్యవేక్షించారు.



